ప్రజాశక్తి

శనివారం 17 ఆగస్టు 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

స్టేడియం వద్ద జరిగిన వైద్య విద్యార్థుల నిరసనలో వేదికపై ఐఎంఎ నేతలు, జూనియర్ డాక్టర్లు సంఘం నేతలు

వైద్యుల రక్షణకు కేంద్రం చట్టం చేయాలి

- ఐఎంఎ, వైద్య విద్యార్థుల ఆందోళనలో డిమాండ్
- కోల్‌కతా ఘటనపై కొవ్వొత్తులతో నిరసన
- నేడు ప్రైవేటు ఆస్పత్రులు బంద్, భారీ ర్యాలీ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : కోల్‌కతాలో వైద్య విద్యార్థిని హత్య, అత్యాచారం చేసిన ఘటనపై గత కొన్ని రోజులుగా జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఆందోళన శుక్రవారం తీవ్రతరమైంది. వైద్యులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, కేంద్ర స్థాయిలో వైద్యుల రక్షణకు చట్టం చేయాలని కోరుతూ ఇండియన్ మెడకల్ అసోషియేషన్ (ఐఎంఎ) ఆధ్వర్యంలో పెద్దఎత్తున వైద్యులు నిరసన తెలిపారు. నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం (ఐజిఎంసి) వద్ద జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నేతలతోపాటు జూనియర్ డాక్టర్ల సంఘం సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తొలుత స్టేడియంలో వైద్య విద్యార్థులు పలు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, వైద్యులపై జరుగుతున్న దాడులను తెలియచేస్తూ ప్రదర్శనలు చేశారు. వైద్యులు, వైద్య విద్యార్థినులు కొవ్వొత్తులు పట్టుకుని స్టేడియం ఎదుట సుమారు గంటకుపైగా నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఐఎంఎ జాతీయ మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం మాట్లాడుతూ వైద్యులపై, వైద్య విద్యార్థులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయన్నారు. వైద్యుల రక్షణకు సంబంధించి చట్టం చేయాలని గతంలో అనేకసార్లు ఎన్నో నిరసన కార్యక్రమాలను నిర్వహించామని, ప్రభుత్వం చట్టం చేస్తామన్నా నేటికీ ఆచరణలో పెట్టడంలేదని అన్నారు. సెంట్రల్ (మిగతా 2లో)

స్టేడియం వద్ద నిరసన తెలుపుతున్న వైద్య విద్యార్థులు

వైద్య విద్యార్థుల నిరసనకు సిఐటియు మద్దతు

(వార్త లోపలి పేజీలో)

చిరు వ్యాపారులతో కలిసి నిరసన తెలుపుతున్న సిఐటియు, హాకర్స్ యూనియన్ నేతలు

చిరు వ్యాపారులపై ప్రతాపం

- కార్పొరేటర్ వత్తిడితో బీసెంట్ రోడ్లో తోపుడు బండ్లు తొలగింపు
- సరుకులు కింద పడేసి బండ్లను వ్యాన్లో తీసుకెళ్లిన విఎంసి సిబ్బంది
- బాధితులకు అండగా సిఐటియు నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి ప్రోద్భలం, ఆదేశాల మేరకు విజయవాడ బీసెంట్ రోడ్ మహంతి మార్కెట్ సెంటర్లోని చిరు వ్యాపారులపై (హాకర్లు) నగరపాలక సంస్థ ఆక్రమణల నివారణ దళం సిబ్బంది, పోలీసులు రెచ్చిపోయారు. వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. శుక్రవారం తెల్లవారుజామున తోపుడు బండ్లు, బల్లలపై ఉన్న వివిధ రకాల బట్టలను కింద పడేసి, దౌర్జన్యంగా ఆ బండ్లను విఎంసి వ్యాన్‌లో వేసుకొని తీసుకెళ్లారు. బాధిత మహిళా చిరు వ్యాపారులు ఎంత ప్రాధేయపడుతున్నా...కనీసంగా కూడా వారి మొర ఆలకించకుండా పోలీసులు, విఎంసి అధికారులు, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది చేసిన ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. రాకపోకలకు ఎటువంటి ఆటంకం లేకుండా గత మూడు దశాబ్దాల నుంచి ఎండనకా వాననక చంటిపిల్లలతో అక్కడే చిన్న చిన్నవ్యాపారాలు చేసుకుంటూ పొట్టపోసుకుంటున్నామని, తమ గోడు వినాలని ఎంత బతిమలాడినా వారు పట్టించుకోకుండా వారి పని ముగించుకొని వెళ్లారు. ఒకానొక దశలో చిరు వ్యాపారులు తీవ్ర ఆందోళన, ఆగ్రహానికి గురయ్యారు. జీవనాధారమైన తమ వ్యాపారాలను తొలగించడం సరైన పద్ధతి కాదని పలువురు మహిళలు పోలీసులు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బందికి ఎదురు తిరిగారు. తమ ఓట్లతో గెలిచిన వారు చివరకు తమ వృత్తినే దెబ్బతీసే పనికి పూనుకుంటారా అంటూ పలువురు మహిళలు శాపనార్థాలు పెట్టారు. మరికొందరు కన్నీటి పర్యంతమయ్యారు.

చిరు వ్యాపారులకు అండగా సిఐటియు

స్థానిక కార్పొరేటర్ (మిగతా 2లో)

మచిలీపట్నంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి అల్పాహారం వడ్డిస్తున్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు

- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : పేదల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు ఎంతగానో తోడ్పడుతున్నాయని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద పునరుద్ధరించిన అన్న క్యాంటీన్‌ను మంత్రి కొల్లు... మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, మాజీ ఎంపి కొనకళ్ల నారాయణరావుతో కలిసి పునః ప్రారంభించారు. అనంతరం అల్పాహారం వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 200 అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని సంకల్పించామన్నారు. మచిలీపట్నంలోని అన్న క్యాంటీన్లో గతంలో వందల మందికి ప్రతిరోజు ఆహారం అందించినట్లు తెలిపారు. జిల్లాలోని ఏడుగురు ఎంఎల్ఎలు, ఎంపితో కలిసి రూ.50 లక్షలు అన్న క్యాంటీన్ నిర్వహణ కోసం విరాళంగా అందజేస్తున్నామన్నారు. అలాగే మచిలీపట్నం నగరానికి చెందిన డాక్టర్ బందావనం ధన్వంతరి ఆచారి ప్రతి సంవత్సరం ఆగస్టు 15న లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించి ఈ ఏడాదికి (మిగతా 2లో)

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన, చిత్రంలో ఎంపి శివనాథ్, ఎంఎల్ఎ బొండా

బృహత్తర కార్యక్రమం

- ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధులు, అధికారులు
- పండుగ వాతావరణంలో నగరంలో క్యాంటీన్లు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ, అర్బన్, వన్‌టౌన్ : ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో పలుచోట్ల శుక్రవారం అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. విజయవాడ (మిగతా 2లో)

అరుణపై పోలీసులు ఎందుకు నిఘా పెట్టారు?

- సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ప్రశ్న

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ముఖ్యమంత్రి చంద్రబాబు గుడివాడ పర్యటన సందర్భంగా సిపిఎం పట్టణ నాయకురాలు బసవ అరుణపై పోలీసులు ఎందుకు నిఘా పెట్టారని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆమెను గృహ నిర్బంధంలో ఉంచేందుకు పోలీసులు ప్రయత్నించారని తెలిపారు. గుడివాడలోని నివాసం ఉంటున్న అరుణ ఇంటి వద్దకు ఈనెల 14 తేదీ రాత్రి, 15వ తేదీ ఉదయం కానిస్టేబుల్ వచ్చారని పేర్కొన్నారు. అలాగే ఇంటి నుండి టిడ్కో గృహాల వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం వద్దకు, అక్కడి నుండి ఊరు వెళ్లేందుకు బస్టాండ్‌కు వెళ్లిన ఆమెను కానిస్టేబుల్ అనుకరించారని తెలిపారు. ఈ చర్యలన్నీ అరుణను గృహ నిర్బంధంలో ఉంచేందుకు చేసిన ప్రయత్నాలేనని తెలిపారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్... గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా టిడిపి కూటమి పాలనలో ముందస్తు నిర్బంధాలు, అరెస్టులు ఉండవని ప్రకటించిన కొద్దిరోజులకే పార్టీ, ప్రజా సంఘాల నేతలపై ఈ విధమైన నిఘా ఎందుకు పెట్టారో పోలీసు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని నరసింహారావు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావతం కాకుండా చూడాలని కోరారు.

అరుణ ఇంటి వద్దకు వచ్చిన పోలీసు కానిస్టేబుల్

ముందస్తు అరెస్టు చేయలేదు : ఎస్‌పి

గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన సందర్భంగా ఎటువంటి ముందస్తు అరెస్టులు చేయలేదని కృష్ణాజిల్లా ఎస్‌పి ఆర్.గంగాధరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఎం నాయకురాలు అరుణను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారన్న వార్త అవాస్తవమని పేర్కొన్నారు. సిపిఎం మరే ఇతర ఆందోళనకారులను ముందస్తు అరెస్టు చేయలేదని స్పష్టం చేశారు.

దేవినేని అవినాష్‌పై వార్తలు హల్‌చల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో నిందితుడిగా ఉన్న వైసిపి విజయవాడ తూర్పు ఇన్చార్జి దేవినేని అవినాష్ దుబాయ్ వెళ్లేందుకు ప్రయత్నించగా, శంషాబాద్ విమానాశ్రయం అధికారులు అడ్డుకున్నట్లు మీడియాలో ప్రచారం జరుగుతోంది. హైదరాబాద్ నుండి దుబాయ్ వెళ్లేందుకు ప్రయత్నించగా, విమానాశ్రయం అధికారులు మంగళగిరి రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు, ఆయనపై కేసులు ఉన్నందున ప్రయాణానికి అనుమతి ఇవ్వొద్దని పోలీసులు చెప్పినట్లు, దీంతో అవినాష్ వెనక్కి వెళ్లిపోయినట్లుగా ప్రచారం జరుగుతోంది.

అంతా అవాస్తవం : అవినాష్

తనపై మీడియాలో వస్తున్న ప్రచారంలో వాస్తవంలేదని దేవినేని అవినాష్ పేర్కొన్నారు. ఈ ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. పనీపాట లేని కొన్ని మీడియా ఛానళ్లు, టిడిపి సోషల్ మీడియా వారు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పారిపోవాల్సిన అవసరంగానీ, ఖర్మగానీ తనకు లేదని పేర్కొన్నారు. తన రక్తంలోనే ధైర్యం ఉందని, రెండు నెలలుగా తూర్పు నియోజకవర్గ ప్రజలకు, వైసిపి కార్యకర్తలకు తన కార్యాలయంలో అందుబాటులోనే ఉన్నానని తెలిపారు. తాను తప్పు చేశానని కోర్టు తీర్పు ఇస్తే దానిని స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నానని, తప్పుడు కేసులకు భయపడి పారిపోయే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. తన తండ్రి నెహ్రూ ధైర్యంగా ఎలా ఉండాలో తనకు నేర్పించారని, టిడిపి నేతలు, కార్యకర్తల్లాగా పారిపోయే మనస్తత్వం తనని కాదన్నారు. తమ అధినేత జగన్ ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తానని చెప్పారు.

చిరు వ్యాపారులపై ప్రతాపం

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ వత్తిడికి తలొగ్గిన అధికారులు చిరువ్యాపారుల జీవనోపాధిపై దెబ్బకొట్టే చర్యలకు పూనుకోవడంతో బాధితులకు సిఐటియు నేతలు అండగా నిలబడి ఆందోళనకు దిగారు. అన్సారీపార్కు సెంటర్‌లో బాధితులను కలుపుకొని హాకర్స్ యూనియన్, సిఐటియు నేతలు అధికారుల వైఖరికి నిరసనగా పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. హాకర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్ శ్రీనివాస్, కె.దుర్గారావు తదితర నేతలు పెద్దఎత్తున ఆందోళన చేశారు. చిరు వ్యాపారులపై అధికారుల వేధింపులు ఆపాలని, స్థానిక కార్పొరేటర్ వైఖరి నశించాలని, వారి వృత్తిని దెబ్బతీయొద్దని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ చిరు వ్యాపారులపై అధికారుల వేధింపులు, దౌర్జన్యాలు ఆపకపోతే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. బాధితులకు అండగా సిఐటియు ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. గత 30 సంవత్సరాల నుంచి ఇదే ప్రాంతాన్ని నమ్ముకొని ఎండనకా, వాననక, పిల్లలు, పెద్దలు అందరూ ఇక్కడే ఉంటూ, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న వారిపై అధికారుల ప్రతాపం ఏమిటని నిలదీశారు. చిరు వ్యాపారులను ఎందుకు తొలగించారో చెప్పాలని డిమాండ్ చేశారు. వారిపై అధికార పార్టీ

బీసెంట్ రోడ్డులో హడావుడి చేస్తున్న విఎంసి సిబ్బంది

కార్పొరేటర్ గత కొద్ది రోజులుగా బెదిరిస్తున్నారని, ఇప్పుడు ఏకంగా మున్సిపల్ అధికారులను ఉసు గొలిపి, బండ్లపై ఉన్న సరుకులను కింద పడేయించి, తోపుడుబండ్లను వ్యాన్‌లో తీసుకెళ్లాలే చేశారని విమర్శించారు. ఇప్పటికైనా ఇటువంటి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, లేనట్లయితే వేలాదిమందిగా ఉన్న చిరు వ్యాపారస్తులంతా ఒక్కటై అధికార పార్టీ నేతలకు, కార్పొరేటర్‌కు తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఉపాధి చూపించాల్సింది పోయి, ఉన్న ఉపాధిని దెబ్బతీసే విధంగా చిరు వ్యాపారస్తులపై కక్ష సాధింపు చర్యలకు దిగడం సరికాదని హెచ్చరించారు. తొలగించిన వ్యాపారాలను కొనసాగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.సుబ్బారావు, టి.ప్రవీణ్, ఎం.బాబురావు, బాల బొమ్మ లక్ష్మణ, హాకర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.మురళి, బి.వెంకటేశ్వరరావు (భూలోకం), హేమంతు కుమార్, వేమారెడ్డి, సూరమ్మ పాల్గొన్నారు.

గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: నందిగామ

O. S. No. 46/2022

సూరే సాంబశివరావు ... వాది

మరియు

1.జైన కృష్ణ

2.నాలం మాలతీ ... ప్రతివాదులు

2వ ప్రతివాది: నాలం మాలతీ, భర్త ఎస్ వి బి ఆర్ ప్రసాద్, డోర్ నెం. 11-62-121ఎ, వినాయకుని గుడి దగ్గర, 1 టౌన్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.

పై నంబర్ దావా యందు 2వ ప్రతివాది ఐన మీ పైన, మరియు జైన కృష్ణ పైన మీ నాన్న గారైన జైన సత్యనారాయణ వాది ఐన సూరే సాంబశివరావు వద్ద అప్పు తాలుకా మీ నాన్న గారు బాకీ చెల్లించకుండా చనిపోగా సదరు బాకీ వసూలు నిమిత్తము దాఖలు దావాలో శ్రీ కోర్టు వారు 2వ ప్రతివాది ఐన మీ హాజరు నిమిత్తము ది. 30.08.2024 కి వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం. 10.30.ని.లకు స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలయును. లేని యెడల పై దావాను మీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందు మూలముగా పై కోర్టు వారు ఆర్డర్ ప్రకారము తెలియజేయటమైనది.

(BY COURT OF THE COURT)

పి. ప్రకాశరావు,
న్యాయవాది.

పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి లక్ష చెక్కును అందజేశారన్నారు. అలాగే మాదివాడ రాము తన కుమారుడు ఆశ్రీత్ మొదటి నెల జీతం లక్ష రూపాయలు చెక్కును అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి బాలశౌరి మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ బాబా ప్రసాద్, స్థానిక నాయకులు బండి రామకష్ణ, డాక్టర్ బందావనం ధన్వంతరి ఆచారి, మాదివాడ రాము, హరే కష్ణ ఫౌండేషన్ ట్రస్ట్ అక్షయపాత్ర సమన్వయకర్త ఆషి బాబు పాల్గొన్నారు.

విజయవాడ తూర్పు నియోజకవర్గంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి భోజనం చేస్తున్న కలెక్టర్ డాక్టర్ సృజన, చిత్రంలో ఎంఎల్ఎ గద్దె రామమోహనరావు, విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి భోజనం వడ్డిస్తున్న ఎంపి కేశినేని శివనాథ్, ఎంఎల్ఎ సుజనా చౌదరి, కలెక్టర్ డాక్టర్ సృజన

బృహత్తర కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

నగరపాలక సంస్థ పరిధిలో పటమట కోనేరు బసవయ్య చౌదరి జడ్‌పిహెచ్ఎస్, బుడమేరు జంక్షన్, గాంధీనగర్, వన్‌టౌన్ గాంధీ పార్కు వద్ద అన్న క్యాంటీన్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, శాసనసభ్యులు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు, సుజానా చౌదరి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రూ.5కే అల్పాహారాన్ని అందించే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియా తదితరాలను ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా వడ్డించారు. స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు చేసిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు తదితరాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు వంద రోజుల్లోపే అన్న క్యాంటీన్లను పున: ప్రారంభించి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో అన్న క్యాంటీన్లను మూసివేస్తే మొబైల్ అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేసి పేదవారి ఆకలి తీర్చామన్నారు. పేదల కడుపు నింపే ఈ అన్న క్యాంటీన్ల నిర్వహణకు దాతలు విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ డాక్టర్ సృజన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం 14 అన్న క్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు. విజయవాడ తూర్పు ఎంఎల్ఎ గద్దె రామమోహన్ మాట్లాడుతూ మంచి ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఇద్దరు చిన్నారులు తమ పుట్టిన రోజును పురస్కరించుకొని రూ. 50 వేల చొప్పున చెక్‌ల ద్వారా అన్న క్యాంటీన్లకు విరాళాలు అందించారని తెలిపారు. సెంట్రల్ ఎంఎల్ఎ బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో కలకాలం ఈ కార్యక్రమం కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎంఎల్ఎ సుజనా చౌదరి మాట్లాడుతూ హరే రామ మూమెంట్స్, అక్షయ పాత్ర ఛారిటబుల్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ల నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. విఎంసి కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర మాట్లాడుతూ విఎంసి పరిధిలో 11 క్యాంటీన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో విఎంసి అడిషనల్ కమిషనర్లు ఎ.మహేష్, కెవి.సత్యవతి, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

In The Court Of The Hon□ble Prl Family Court Vijayawada
FCOP;-1524/2023

Between:-
Reddycharla Gopichand ...Petitioner
And
Reddycharla Mounika @ Budiputi Mounika ...Respondent
To
Reddycharla Mounika @ Budiputi Mounika W/o Reddycharla Gopichand D/o Babu Rao@Raja aged about 24 years, D.No.5-6/4-14B, K.L.Rao Park Road, Gandhibomma Left Side Sandu Chittinagar, Vijayawada-1

పై నెంబర్ కేసులో శ్రీ కోర్టువారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబర్ కేసు, పై చూపిన కోర్టునందు ది.07-10-2024వ తేదిన వాయిదా ఉండి ఉన్నది. కావున ఆ రోజున మీరు స్వయంగా కాని, మీ న్యాయవాది ద్వారా కాని పై చూపిన కోర్టునందు ఉదయం 10-30 ని॥లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపగరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

శ్రీ కోర్టువారి ఉత్తర్వు మేరకు
వాయిదా:07-10-2024

KURAPATI ANANTHA BABU
POLISETTI SANTHA RAM
PATHIVADA DURGA RAO
YENNETY NAGESWARA RAO
ADVOCATES
#8-17-49, Ismail Street,
Vynchipet, Vijayawada-520001,
Cell:-9848458237, 9032404451

వైద్యుల రక్షణకు కేంద్రం చట్టం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రొటెక్షన్ యాక్ట్ కేంద్రస్థాయిలో వస్తే తప్ప వైద్యులపై దాడులు ఆగవన్నారు. అలాగే వైద్యులపై దాడి చేసిన వారిని ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలన్నారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఫణిధర్ మాట్లాడుతూ వైద్యులను దేవుడితో సమానంగా భావిస్తారని, కానీ అటువంటి వారిపైనే దాడులు జరగడం బాధాకరమని అన్నారు. 2008లో కూడా నీలోఫర్ ఆసుపత్రిలో రెసిడెంట్ వైద్యునిపై దాడి జరిగిన సందర్భంలో పెద్దఎత్తున వైద్యులు నిరసన తెలియచేశారని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వైద్యుల రక్షణకు చట్టం తీసుకువచ్చినా అది పూర్తి స్థాయిలో అమలు జరగలేదని అన్నారు. అయితే రాష్ట్రస్థాయిలో కాకుండా కేంద్ర స్థాయిలో వైద్యుల రక్షణకు చట్టం వస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఐఎంఎ ప్రతినిధులు డాక్టర్ రవీంద్రనాథ్, డాక్టర్ శింగరి ప్రభాకర్, డాక్టర్ నోరి సూర్యనారాయణ, డాక్టర్ మెహబూబ్ షేక్, డాక్టర్ పలువురు సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో నిరసన

ఆంధ్రప్రదేశ్ జూనియన్ డాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో నగరంలోని కొత్త ప్రభుత్వాస్పత్రి ఆవరణలో వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వైద్య విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, అలాగే కేంద్ర స్థాయిలో వైద్యుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. శనివారం నుండి సాధారణ వైద్య సేవలు నిలిపివేస్తున్నామని, అత్యవసర వైద్యం మాత్రమే అందిస్తామని జూనియర్ డాక్టర్లు ప్రకటించారు.

నేడు ఆస్పత్రుల బంద్‌కు ఐఎంఎ పిలుపు

కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన దాడులకు నిరసనగా, దోషులను శిక్షించాలని కోరుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యం లో శనివారం ఒకరోజు బంద్ కు పిలుపు నిచ్చారు. ఈసంద ర్భంగా నగరంలోని పలు ప్రయివేటు ఆస్పత్రుల్లో సాధారణ వైద్య సేవలను నిలిపివేస్తున్నామని, అత్యవసర వైద్యం మాత్రమే అందిస్తామని ఇప్పటికే ఐఎంఎ ప్రతినిధులు ప్రకటించారు.

MARKETING OF 100% WATER SOLUBLE FERTILIZERS

As per the Provisions of S.O. 2900 (E) dated 24th October, 2015 issued by Ministry of Agriculture and Farmers Welfare, New Delhi.

We intend to Import and Market the following 100% water soluble Fertilizers in the states of Andhra Pradesh & Telangana.

1. 00 : 40 : 40
2. 25 : 16 : 12

TROPICAL AGROSYSTEM (INDIA) PVT LTD.
Door No. 76-18-18
Plot No.18, Iron Complex
Bhavanipuram Bypass Road,
Vijayawada - 520012.
Cell : 0866-2973655

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 47 / 2020

గనిపినేని మల్లికార్జున రావు - వాది
Vs
సవలం వెంకటేశ్వర్లు - ప్రతివాది

దావాసమను

టు,
సవలం వెంకటేశ్వర్లు, తండ్రి **కేశవులు,**
హిందూ, వయస్సు 57 సం॥లు, ఉద్యోగి,
ఇంటి నెంబరు. 6, బిఎస్ఎన్ఎల్ స్టాఫ్ క్వార్టర్సు,
బిఎస్ఎన్ఎల్ ఆఫీసు భవనం, మాచవరం,
విజయవాడ సిటీ, క్రిష్ణా జిల్లా,
ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబరున వాది మీపైన దావా పరిహారంనకు డిక్రీ కోరుతూ దాఖలు చేసిన **దావా నెం.47/2020** నందు మీయొక్క దావా సమను నిమిత్తం శ్రీయుత కోర్టువారు **తే22-08-2024ది నకు** వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు అనగా **తే22-08-2024దిన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 22-08-2024

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

కందుకూరు **యం.మల్లికార్జునరావు**
తేది: 15-08-2024 బి.కాం., బి.యల్.,
వాది తరపు న్యాయవాది

చిరస్మరణీయుడు సర్దార్ గౌతు లచ్చన్న

బందరులో లచ్చన్నకు నివాళులర్పిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్యమాలు నడిపిన మహానేత సర్దార్ గౌతు లచ్చన్న చిరస్మరణీయుడని భూగర్భ, గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న గారి 115 వ జయంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద లచ్చన్న విగ్రహానికి , మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి, కష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు పూలమాలవేసి నివాళు లు అర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ అని పిలిపించుకున్న గొప్ప నాయకుడు గౌతు లచ్చన్న అని .స్వాతంత్ర్యం రాకముందు వచ్చిన తర్వాత రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని కొనియాడారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశంలో వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి అన్నారు. రైతులసంక్షేమం కోసం, గౌతు లచ్చన్న కార్యదక్షత, ఉక్కు సంకల్పం వల్లే ఆయనకు సర్దార్ అనే పేరు వచ్చిందన్నారు. ఉత్తరాంధ్ర నుంచి ఎగసిపడ్డ రాజకీయ కెరటమని, ఆయన జీవితాంతం బలహీనవర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన పేదల ఆశాజ్యోతి అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో తనదైన పాత్ర పోషించి సర్ధార్‌గా పేరుగాంచిన గౌతు లచ్చన్న తదనంతర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్నా రన్నారు. తాను నమ్మిన సిద్ధాం తం కోసం పదవులను సైతం త్యాగం చేశారన్నారు. తలు చుకుని ఆ స్ఫూర్తిని కొనసా గించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధన్వంతాచారి, కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య), బండి రామకృష్ణ,మోటమర్రి బాబా ప్రసాద్,బత్తిన దాస్,గోపు సత్యనారాయణ, ఐపీసీ కరుణాకర్, బచ్చుల సుబ్రహ్మణ్యం, నగర పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా,కుంచె నాని,పీవీ ఫణి కుమార్, పిప్పళ్ళ కాంతారావు, పల్లపాటి సుబ్రహ్మణ్యం, కాగిత వెంకటేశ్వరరావు, కాగిత గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేసిన మహాయోధుడు స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతులచ్చన్న నేటి యువతకు ఆదర్శప్రాయులని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్యలు అన్నారు. శుక్రవారం స్థానిక పాత సంతబజార్ వద్ద గల గౌతు లచ్చన్న విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్ఛాపురం నుండి మద్రాసు వరకు దున్నే వాడికే భూమి ఇవ్వాలని కోరుతూ పాదయాత్ర చేసిన మహోన్నత వ్యక్తి లచ్చన్న అన్నారు. భావితరాల వారు గుర్తు పెట్టుకోవలసిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మరీదు రోహిణి, వేమవరం శ్రీను, కంచర్ల సుధాకర్, సతీష్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో నివాళులర్పిస్తున్న దృశ్యం

అవనిగడ్డలో నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : స్వాతంత్ర సమర యోధులు కీర్తిశేషులు గౌత లచ్చన్న 105వ జయంతిని అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్ గోతులచ్చన్న చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మహాత్మా గాంధీ పిలుపు అందుకొని 21 స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న గౌత లచ్చన్న 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్షణ సైతం అనుభవించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బం డే శ్రీనివాసరావు, టిడిపి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఐకు శుభాకాంక్షలు తెలుపుతున్న పట్టణ ప్రముఖులు

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-అవనిగడ్డ :అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి. యువకుమార్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల పరిధిలో అక్రమ మట్టి బుసుక, ఇసుక తవ్వకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా అక్రమంగా మద్యం షాపుల నుండి లిక్కర్ సరఫరా చేసిన గ్రామాల్లో మద్యం అమ్మిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గంజాయి మీద ఉక్కు పాదం మోపినట్లు తెలిపారు. అతి త్వరలో గంజాయి బాధితుల మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించుచున్నామని తెలిపారు. అవనిగడ్డ సర్కిల్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన సహించేది లేదని సిఐ హెచ్చరించారు.

సిఐకు పలువురు శుభాకాంక్షలు

అవనిగడ్డ నూతన సిఐగా గురువారం విధుల్లో చేరిన జి యువకుమార్‌కు పలువురు పట్టణ ప్రముఖులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం టిడిపి వాణిజ్య విభాగం కమిటీ అధ్యక్షులు ఘంటసాల కన్నయ్య, కిరాణామార్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు డి జగన్ మోహన్ రావు, పంచాయతీ ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, నంబూరు సుబ్రహ్మణ్యం, విశ్వంశెట్టి శేషు, చెన్నగిరి అయ్యప్ప సిఐని కలసి పుష్పగిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అవనిగడ్డ జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు సిఐని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మోపిదేవి : మండలంలోని కొక్కిలిగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం రెండో శుక్రవారం సుహాసినిల చేత వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. ఆలయ అర్చకులు, వేద పండితులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వక్ఫ్‌బోర్డు అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక గుల్జార్‌చౌక్ మస్జిద్‌క్ సంబంధించిన 27 షాపుల నుండి వసూలు చేసిన అనధికార అగ్రిమెంట్ల విషయంలో సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్‌గౌడ్ రాష్ట్ర లోకాయుక్తకు చెసిన ఫిర్యాదుపై జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ఎండి నుహూ అలిషా, అస్సిటెంట్ మహమ్మద్ కరీముల్లాలు శుక్రవారం గుల్జార్‌చౌక్ మస్జిద్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటి అధ్యక్షులు కరీం బేగ్, కార్యదర్శి మొహమ్మద్ రజాక్‌బాషా, ట్రెజరర్ నూర్ అహ్మద్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధికారుల అనుమతి లేకుండ గతంలో 2017లో ఉన్న కమిటి అధ్యక్షుడు ఇబ్రహీం 27 షాపుల నుండి అడ్వాన్స్‌గా సుమారు 12లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపించారు. ఆ డబ్బులు ఇప్పటి వరకు నూతన కమిటి సభ్యుల

అకౌంట్‌లో జమ చేయలేదన్నారు. వక్ఫ్‌బోర్డు అనుమతి తీసుకోకుండా వసూలు చేసిన నిధుల విషయంలో జరిగిన అవకతవకలపై జిల్లా వక్ఫ్‌బోర్డు అధికారులు రికార్డులు, రసీదులను పరిశీలించారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ గ్రామంలో డబ్బులతో చిత్తులాట నిర్వహిస్తున్న పలువురిని అరెస్టు చేసినట్లు కూచిపూడి ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. వారి వద్ద నుండి 4790 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేశామన్నారు. అసాంఘిక కార్యక్రమాల గురించి ఏదైనా సమాచారం ఉంటే తెలియ జేయాలని, వారి వివరాలుగోప్యంగా ఉంచుతామన్నారు. చట్ట వ్యతిరేక పనులు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

పలుచోట్ల అన్నక్యాంటీన్లు ప్రారంభం

ఉయ్యూరులో...

గుడివాడలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : పేద ప్రజలకు మూడుపూట్లా తక్కువ ధరకు అన్నం పెట్టాలన్న ఉద్దేశంతోనే అన్నక్యాంటీన్లు ప్రారంభిస్తున్నట్లు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి అన్నారు. ఉయ్యూరు శివాలయం రోడ్డులో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ ఎమ్మెల్యే బోడె ప్రసాదో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పెనమలూరు నియోజకవర్గంలో మరో మూడు నాలుగు క్యాంటీన్లు ఏర్పాటుచేసేందుకు కషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బో డె ప్రసాద్, ఉయ్యూరు చైర్మన్ వి.సత్యనారాయణ, మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, వార్డు కౌన్సిలర్ పి.శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు జయదేవ్, బుల్లెట్బాబి, చిరంజీవి, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన** : పట్టణ పరిధిలోని బస్టాండ్ ప్రక్కనే ఉన్న అన్న క్యాంటీన్ బందర్ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలసౌరి మాట్లాడుతూ పేదల ఆకలిని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని పున:ప్రారంభించారన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర ధరలను దష్టిలో ఉంచుకుని కూడా ఐదు రూపాయలకే భోజనం, టిఫిన్ పెట్టడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేకే ప్రసాద్, బందరు పార్లమెంట్ మాజీ సభ్యులు కొనకళ్ళ నారాయణ, మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, తాసిల్దార్ రెహమాన్, మున్సిపల్ ఏఈ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : పేద ప్రజలకు ఉపయోగపడే అన్నా క్యాంటీన్‌లను స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చి ప్రోత్సహించాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక ఏజీకే స్కూల్ సెంటర్లోని అన్నా క్యాంటిన్ టిడిపి రాష్ట్ర నాయకుడు కొనకల్ల బుల్లయ్యతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు రెండవ అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి టిడిపి నాయకులు ప్రజలకు అల్పాహారం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ డి.ఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పెడనలో...

రికార్డులు పరిశీలిస్తున్న ఎండిఒ కృష్ణవేణి

సచివాలయాలు తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామ సచివాలయాలను శుక్రవారం ఎంపీడీవో, గ్రామ స్పెషల్ ఆఫీసర్ డి. కృష్ణవేణి శుక్రవారం పరిశీలించారు. మండల ఎంపీడీవోగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆమె తొలిసారిగా సచివాలయ1, సచివాలయం 2 సచివాలయాలను సందర్శించి వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలకు సక్రమంగా సేవలు అందించాలని సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఏ జే ఎల్ నరసింహారావు,శానిటరీ ఇనస్పెక్టర్ వాణి కుమార్, సచివాలయ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

వేతనాలు చెల్లించాలని కోరుతూ శానిటేషన్ కార్మికులతో కలిసి నిరసన తెలుపుతున్న బోయి సత్యబాబు

పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి

సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరపాలక సంస్థ హెల్త్ విభాగంలో పనిచేస్తున్న శానిటేషన్, మలేరియా కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు అధికారులకు విజ్ఞప్తి చేశారు. నగరపాలక సంస్థ సర్కిల్-1 కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శానిటేషన్ కార్మికుల పెండింగ్ వేతనాల చెల్లింపులు అంశంపై నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం శుక్రవారం నిర్వహించి, మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ వేతనాలు చెల్లింపులు ఆలస్యం కావడం, రవాణా ఛార్జీలు పెరగటం వలన కార్మికులు తీవ్ర ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు గురవుతున్నారని పేర్కొన్నారు. వారికి రావలసిన హెల్త్ అలవెన్స్ చెల్లింపుల్లో కూడా మున్సిపల్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వము నిర్లక్ష్య వైఖరి అవలంబించడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. పై సమస్యల పరిష్కారం కోసం అధికారులు తక్షణమే స్పందించని యెడల నగరంలోని శానిటేషన్ విభాగ కార్మికుల అందరితో సమ్మె పోరాటానికి సమయత్వం కావాల్సిన అవసరం ఏర్పడుతుందని తెలిపారు. దీనికి మున్సిపల్ అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

నందిగామలో అన్నక్యాంటీను ప్రారంభించి భోంచేస్తున్న ఎంపి చిన్ని

అన్న క్యాంటీన్లు ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో రైతు బజార్ నందు అన్న క్యాంటీన్ ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకలి తీర్చటమే ప్రభుత్వం ప్రథమ కర్తవ్యమన్నారు. **తిరువూరు :** తిరువూరు మెయిన్ రోడ్డు, మసీదు సెంటర్ లో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయనే ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించారు. రాజాకీయాలకు ఆతీతంగా భవిష్యత్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా కలిసి వచ్చే దాతల సహకారంతో అన్న క్యాంటీన్ సేవలను విస్తృత పరుస్తామని కొలికపూడి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గద్దె వెంకటేశ్వరరావు, నగర పంచాయతీ కమిషనర్ లోవరాజు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలో కమలహాలు సెంటర్‌లో అన్న క్యాంటీన్‌ను ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య, నాయకులు నెట్టెం రఘురాం, కూటమి నాయకులు, అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం అన్న క్యాంటీన్‌లో వారి చేతులు మీదుగా అందరికీ టిఫిన్ వడ్డించి, వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. పేదలకు కేవలం రూ. 5 కే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఇస్తామని చెప్పారు.

తిరువూరులో అన్నక్యాంటీన్ ప్రారంభించి వడ్డిస్తున్న ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు

పశ్చిమంలో సమస్యలపై ప్రత్యేక దృష్టి

విఎంసి అధికారులతో సమీక్షలో ఎంఎల్ఎ సుజనా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ అభివద్ధి కోసం ఎలాంటి కార్యక్రమాలను చేపట్టాలనే దిశగా పశ్చిమ ఎంఎల్ఎ సుజనా చౌదరి అధికారులతో చర్చలు జరుపుతున్నారు. శుక్రవారం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో నియోజకవర్గ అభివృద్ధిపై సుజనా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి విఎమ్‌సి మున్సిపల్ కమిషనర్ జ్ఞాన చంద్ర, జోనల్ కమిషనర్ రమ్య కీర్తనతో పాటు ఇంజనీర్లు, ఇతర అధికారులు, హాజరయ్యారు. అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రతి శాఖకు సంబంధించిన కార్యక్రమాలపైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తీసుకున్నారు. నగరాభివృద్ధి కోసం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎలాంటి కార్యక్రమాలను చేపడుతుందనే దానిపై చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల స్థితిగతులపై (విఎమ్‌సి) ప్రజారోగ్య, హార్టికల్చర్, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విఎంసి కమిషనర్ జ్ఞాన చంద్ర వివిధ ప్రాజెక్టుల స్థితిగతులను సుజనాకు వివరించారు. మౌలిక సదుపాయాల కల్పన, రోడ్లు, విద్య, వైద్యం, ప్రసూతి ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయడం, గత ప్రభుత్వ పాలనలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణ, అభివద్ధి పనులపై నివేదిక రూపొందించాలని సుజనా అధికారులకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అనుసంధానం చేసి విజయవాడను స్మార్ట్ సిటీగా తయారు చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సుజనా తెలిపారు.

విఎంసి అధికారుల సమావేశంలో ఎంఎల్ఎ సుజనా చౌదరి, కమిషనర్ జ్ఞాన చంద్ర

శిరీష హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలం కేంద్రమైన వత్సవాయిలోని నూతనంగా నిర్మించిన శిరీష హాస్పిటల్‌ను ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. స్థానిక ఎన్‌డిఎ కూటమి నాయకులతో, హాస్పటల్ యాజమాన్యం వారితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఈ హాస్పటల్‌ను అందుబాటులోకి తేవడం అభినందనీయమని అన్నారు. హాస్పటల్ యాజమాన్యం వారితో కలిసి హాస్పటల్‌ను ఎంఎల్ఎ సందర్శించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గ్రామంలోని ,సామాన్య ప్రజలకు సైతం తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని, హాస్పటల్ యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పోలంపల్లి మున్నేరు డ్యాము పరిశీలన

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని పోలంపల్లి గ్రామంలో రాజీవ్ మునేరి డాం వద్ద చెక్ డ్యామ్ సమీపంలో ఇటీవల కురిసిన వరదలకు పోసిన కట్టలు తెగిపోవడంతో స్థానిక ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. అధికారులతో మాట్లాడారు. ఈ మధ్యకాలంలో వచ్చిన వరదకు గతంలో పోసిన ఇసుక కట్టలు తెగటమే కాక లంక కూడా తెగి ఏటి ప్రవాహం అంతా కిందకి పోతుంది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు, రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిశీలించారు. ఈ సందర్భంగా గండినీ పూడ్చుమని, తెగిపోయిన లంక భాగాన్ని పూడిపించమని రైతులకు సకాలంలో సాగినీరు అందజేయాలని సూచించారు. అందుకు తగిన నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, అధికారులు జెఇ, డిఇ, వివిధ హోదాలో ఉన్న నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం

విజయవాడ : 19వ డివిజన్ లబ్బీపేటలో కాంగ్రెస్ నగర కమిటీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఘనంగా జరిగాయి. అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి అన్సారీ, విజయవాడ తూర్పు డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బాజి, నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రహీం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పీటర్, మాజీ ఎపిసిసి ప్రధాన కార్యదర్శి జయ్యద్ జునైద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం శ్రీ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఇఒ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

వాసు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి, భవానీపురం : జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు జన్మదిన వేడుకలు 45వ డివిజన్‌లో జనసేన డివిజన్ అధ్యక్షురాలు బొమ్ము గోవిందలక్ష్మి-రాంబాబు దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. కబేళారోడ్డులోని ఎన్ కన్వెన్షన్ ఎదురుగా వున్న జనసేన 45వ డివిజన్ కార్యాలయం వద్ద ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ అధ్యక్షులతో పాటు 45వ డివిజన్ జనసేన ఉపాధ్యక్షులు ముత్తంశెట్టి దుర్గా కిషోర్, కార్యదర్శి మద్ది రామలక్ష్మణరావు పాల్గొన్నారు.



రెడ్డిగూడెం మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. మండల పరిషత్ అధ్యక్షురాలు రామినేని దేవి ప్రవీణ్య వీరస్వామి నాయడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రెయినేజీ వ్యవస్థను శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలాజీ కుమార్, ఎంపిడిఓ విష్ణు ప్రసాద్, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న సదానంద గిరి స్వామిజీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి రుద్రప్రయాగకు చెందిన శ్రీ శ్రీ శ్రీ సంత్ సదానంద గిరి మహారాజ్ స్వామీజీ (108 సంవత్సరాలు) శుక్రవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

ఉత్సాహంగా ప్రభల ఉత్సవం

ప్రజాశక్తి-గన్నవరం : శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని పాత గన్నవరంలోని తిరుపతమ్మ ఉన్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గన్నవరం, బిబిగూడెం, పురుషోత్తపట్నం, దావాజిగూడెం గ్రామాల నుండి వేలాది సంఖ్యలో మహిళలు ఆలయానికి వచ్చి మానుపూజలు జరిపి పాలపొంగళ్లు పెట్టారు. అమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. సొసైటీపేటలో డాక్యుమెంట్ రైటర్ చిట్టినేని వెంకటరావు సౌజన్యంతో యువ కులు భారీ ప్రభను కట్టి ఊరేగించారు. యాదవుల పేట రామాలయం వద్ద యాదవ సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో యువకులు ప్రభలు కట్టి సందడి చేశారు. అదే విధంగా గౌడపేట నుండి యువ కులు ప్రభ కట్టిఊరేగింపు నిర్వహించారు. డప్పులు, పాట లతో సందడి చేశారు. పాత గన్నవరం నుండి ఒక ప్రభను కట్టారు. అందంగా అలంకరించి ఎడ్లబళ్లపై ఎత్తైన ప్రభలు కట్టడంతో పాటు వాటికి జనరేటర్ లైటింగ్లు పెట్టి అందరి దష్టిని ఆకరించారు.ప్రభలన్నీ సాయంత్రానికి తిరుపతమ్మ ఆలయానికి చేరుకున్నాయి. అక్కడ గుడిచుట్టూ తిరిగిన తర్వాత పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు జరిపి ఒకటే సందడి చేశారు. సాయంత్రం ఆలయం నుండి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను అలంకరించిన ట్రాక్టర్లో ఉంచి గ్రామోత్సవం చేపట్టారు. మూడు రోజులు పాటు ఈ ఉత్సవం సాగుతుందని ఆలయ నిర్వాహకులు జాస్తీ శ్రీధర్ తెలిపారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకట బాలవర్ధన రావు, ఇంచార్జ్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, సీఐ బి.వి. శివ ప్రసాద్, సర్పంచి సౌజన్య, ఉప సర్పంచ్ పాలడుగు నాని పాల్గొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. తిరుతమ్మ ఆలయం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు.

రహదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రహదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత కమిటీ సమావేశం జరిగింది. గత సమావేశంలోని చర్చించిన సమస్యలకు తీసు కున్న చర్య నివేదికపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ రహదారులు 216, 65, 16, 165లతో పాటు జిల్లాకు సంబంధించిన ఇతర రహదారులపై 61 ప్రమాదకర ప్రదేశాలను (బ్లాక్ స్పాట్స్) కమిటీ ఉమ్మడి పరిశీలన చేసి గుర్తించినట్లు కమిటీ సభ్యులు కలెక్టర్కు వివరించారు. వాటిలో 47 బ్లాక్ స్పాట్స్ కు అంచనాలు తయారు చేసినట్లు తెలిపారు.2024వ సంవత్సరంలో జూలై వరకు అనేక చోట్ల రోడ్డు ప్రమాదాలతో 187 మంది మరణించారని, వారిలో అత్యధికంగా 106 మరణాలు వివిధ జాతీయ రహదారులపై సంభవించినట్లు వివరించారు. ప్రధానంగా ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీల వలన ప్రమాదాలు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. నిబంధనలను అతిక్రమించిన వాహనదా రులపై రవాణా శాఖ 1,014 , పోలీసు శాఖ 50,964 కేసులను నమోదు చేయగా, 140 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి రూ.8,65,500 జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిగిలిన బ్లాక్ స్పాట్స్ కు సంబంధించి అంచనాలను రూపొందించాలని, త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై యువతకు విస్తత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సీట్ బెల్ట్, శిరస్త్రాణం (హెల్మెట్) ధరించడంపై ప్రయోజనాలు, మద్యపానం సేవించి వాహనాలు నడపటంపై దుష్ప్రభావాలను వివరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి పురేంద్ర, ఏఎస్పి ప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ ప్రజా రవాణా అధికారిణి వాణిశ్రీ, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇఒపిఆర్డి శ్రీనివాస్కు అవార్డు

ప్రజాశక్తి-పెదపారుపూడి : కష్టమైనా ఇష్టపడి పని చేస్తే తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని మండల ఈఓపిఆర్డి వంగ శ్రీనివాస్ (వంశీ) అన్నారు. మండలం లోని పెదపారుపూడి ఎంపీడీవో గా పనిచేస్తున్న టి. సీతామహాలక్ష్మి, పెదపారుపూడి గ్రంథాలయ అధికారిణి ఎంవీఎస్ లక్ష్మి, అగ్రికల్చరల్ అసిస్టెంట్ విక్రమ్, ఎంజీఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ లోకేష్లకు, తనకు కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ చేతుల మీదుగా ప్రభుత్వం అందించే ఉత్తమ అవార్డు, ప్రశంస పత్రాలను అందించినట్లు ఆయన తెలిపారు.

గన్నవరం పోలీస్‌స్టేషన్ సెటిల్‌మెంట్లకు అడ్డా

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పోలీస స్టేషన్‌లో ఉద్యోగం అంటే కత్తి మీద సామే... ఇది పొలిటికల్ సెన్సిటివ్ స్టేషన్‌గా పేరొందింది. అధికార పార్టీ రాజకీయ నాయకులకు ఎదురు వెళ్లినా, వారి మాట వినకపోయినా, ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాదని ఎదిరిస్తే వేటుపడుతుంది. ఇది గత కొన్ని నీళ్లుగా జరుగుతున్న పరిస్థితి. ఎక్కడకు సీఐగా వచ్చిన అధికారులు కొందరు చెయ్యకూడని తప్పులు చేసి అర్థాంతరంగా బదిలీ వేటుతో వెళ్లిపోయారు. ఈ స్టేషన్‌లో సంపాదన కోసం సెటిల్మెంట్లను ప్రోత్సహించడం, కోడి పందాలు పేకాటలకు రహస్య అనుమతులు ఇవ్వడం జరుగుతూ వచ్చింది. సీఐ ఆధ్వర్యంలోనే ఈ వ్యవహారాలను కొనసాగడంపై అనేక సార్లు ఉన్నతాధికారులకు రిపోర్టులు వెళ్లాయి. కొంతమందిపై వేటు పడింది. ఈ క్రమంలో గన్నవరం స్టేషన్ అంటే పెనం మీద కూర్చున్నట్టే అని అధికారుల్లో వాదన ఉంది. అయితే సంపాదన బాగా కావాలనుకునేవారు మాత్రం ఇక్కడకు వస్తుంటారనే వాదన ఉంది. మొదటి వరకు ఇక్కడ పని చేసిన సిఐ కూడా అనేక విమర్శలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. దండీగానే సంపాదించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడే కొనసాగాలని ఎంత ప్రయత్నించినా తప్పని పరిస్థితుల్లో ఆయనపై బదిలీ వేటు పడింది. ఎందుకంటే వైసీపీకి అనుకూలంగా ఆయన పనితీరు కొనసాగిందని విమర్శలు రావడంతో బదిలీ తప్పని పరిస్థితి అయ్యిందని పోలీసు వర్గాల్లో చర్చ సాగుతుంది. ఇక్కడ సిబ్బంది కూడా పేకాట నిర్వాహకులతో కుమ్మక్కై భారీగానే వసూలు చేసుకుని జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొత్తగా ఏసీబీలో పని చేసిన డివి శివప్రసాద్ గన్నవరం సీఐగా బదిలీపై వచ్చారు. ఈయన పనితీరు ఏవిధంగా ఉంటుందో వేచి చూడాలి. పాత అధికారుల మార్గంలోనే ముందుకు వెళతారా? సిబ్బందిని కంట్రోల్ లో పెడతారా?వేచి చూడాలి అంటున్నారు.

ఈ స్టేషన్లో సొమ్ము కొడితేనే పని?

గన్నవరం పోలీస్ స్టేషన్ లో సొమ్ము కొడితేనే పని అన్న విమర్శలు ఉన్నాయి. కొంతమంది సిబ్బంది నేరుగా అధికారుల పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి ఇక్కడ ఉంది. ముఖ్యంగా పేకాట ఆర్గనైజర్ల నుంచి భారీగానే దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది ఇన్ఫార్మర్లను పెట్టుకుని ఈ వ్యవహారం సాగిస్తున్నారని చెప్పాలి. ఇంకా చెప్పాలంటే సెటిల్మెంట్లకు అడ్డగా మారిందని అంటున్నారు. సొమ్ము కొట్టినోడికి న్యాయం జరుగుతుంది. స్టేషన్లోని అధికారి నుంచి సిబ్బంది వరకు అనుసరిస్తున్న తీరిదని జనాలు చెప్తున్నారు. అంతేకాకుండా జోరుగా పేకాట కొనసాగుతోంది. మొన్నటి వరకు వైసిపి పార్టీకి చెందిన వ్యక్తులు పోలీసులతో రహస్య ఒప్పదం చేసుకుని ఆర్గనైజింగ్ జూదం నిర్వహిస్తున్నారనే విమర్శలున్నాయి . పోలీసులకు నెలవారీ వాటాగా వేలల్లో సొమ్ము ముడుతోందనే ఆరోపణలున్నాయి. తెంపల్లి, గొల్లలపల్లి, ముస్తాబాద, మర్లపాలెం, కేసరపల్లి, సూరంపల్లి గ్రామాల్లో రహస్యంగా పేకాట జూదాలు సాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పేకాట, కోడిపందాల ఆర్గనైజర్లు ఫోన్ల ద్వారా జూదరులకు సమాచారం ఇచ్చి ఆట వద్దకు రప్పిస్తున్నారు. రోజుల తరబడి ఆట కొనసాగిస్తున్నారు. లక్షల్లో సొమ్ము చేతులు మారుతోందని చెబుతున్నారు.

ఈ స్టేషన్‌లో సీఐ కీలక అధికారి. గన్నవరం మండలంలో 24 గ్రామాలు ఉంటే 4 మినహా మిగిలినవి ఈ స్టేషన్ పరిధిలోనే ఉన్నాయి. ఇద్దరు ఎస్ఐలు ఉన్నా సీఐ చెప్పిందే వేదం. దీంతో గతంలో పనిచేసిన వారంతా సెటిల్మెంట్లకు పేకాట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి సంపాదించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్టేషన్కు ఏదైనా పనిమీద రాజకీయ నాయకులు, పెద్దలు వస్తే.. సాయంత్రానికి అధికారి నుంచి వారికి ఫోన్ వెళుతుంది. మీ పని చేస్తాం అయితే ముందుగా స్టేషన్ అవసరాల కోసం ఓ పాతిక పంపించండి? అనే మాట అధికారి

నుంచి వస్తోంది. గత నెలలో ఓ రాజకీయ నాయకుడు తన కేసు విషయమై అధికారిని కలవగా సాయంత్రానికి ఆయనకు పాతిక పంపమని ఫోన్ వెళ్లడం గమనార్హం.

కొత్త సిఐ ఏం చేస్తారో చూడాలి.

ఈ స్టేషన్ కు కొత్తగా డివి శివ ప్రసాద్ బది లీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ప్రసాద్ వేరే ప్రాంతా నికి వెళ్లారు. కొత్త సీఐ సెటిల్మెంట్లకు చెక్ పెడ తారా? పేకాట లేకుండా చూ స్తారా అన్నది వేచి చూడాలి. ఎందుకంటే గన్నవరం ఎమ్మెల్యే పేకాట, కోడిపందాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఈ పరిస్థితుల్లో గన్న వరంలో పనిచేయడం టెన్షన్.. టెన్షన్ గా ఉంటుందని అంటున్నారు. ఏదేమైనా సిబ్బందిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ఆయనపై ఉందని జనాలు అంటున్నారు. డిపార్ట్మెంట్లో ఈయన మంచి వ్యక్తి అనే మాట ఉంది. ఈ పొలిటికల్ టెన్షన్ తట్టుకొని ఎంత జాగ్రత్తగా పని చేస్తారో వేచి చూడాలి. పేదలకు మంచి చేస్తే ఆ శివయ్యే అవుతారు.

నిత్యాన్నదాన సత్రం ప్రారంభం

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల గ్రామంలోని శ్రీ బాల పార్వతీ సమేత జలధీశ్వర స్వామివారి ఆలయం దర్శించే బ్రాహ్మణ భక్తులకు కోసం గుడి పక్క రోడ్డులో శ్రీ సదానంద తీర్థ వరసిద్ధి వినాయక శ్రీ బాల పార్వతి జలధీశ్వర స్వామి బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రంను గురువారం ప్రారంభించారు. చల్లపల్లికి చెందిన బ్రాహ్మణ సంఘ నాయకులు పత్రి హనుమంత రావు పూజా కార్యక్రమంతో ప్రారంభించారు. నిర్వాహకులు ఆర్.శ్రీమహాలక్ష్మి, ఘంటసాల కష్ణమోహన్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రముఖ శైవ, బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలలో ఏకపీఠంపై బాల పార్వతితో కలిసి జలధీశ్వర స్వామి వారు ఆవిర్భవించటంతో ఈ గ్రామం ప్రముఖ క్షేత్రంగా విరాజిల్లుతున్నదని తెలిపారు. ఈ గ్రామంలోని దేవాలయాలను దర్శించటానికి వచ్చే బ్రాహ్మణ భక్తులకు ప్రతీ రోజూ ఉచితంగా భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.డి.వి. శేషాచార్యులు, పిసుపాటి నరసింహ రావు, రిటైర్డ్ తహసీల్దార్ రాధాకష్ణ, కొక్కిలిగడ్డ ప్రసాద్, ఆర్చకులు కష్ణకిషోర్ చలపతి, డా.హరీష్, కే.కోదండ రామ శర్మ, దక్షిణామూర్తి, ఘంటశాల రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ : సర్పంచ్

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గ్రామ సర్పంచ్ ముళ్ళపూడి సునీత అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు, కరెంటు, రోడ్ల వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. పారిశుధ్యకు ప్రత్యేక శ్రద్ధ నిర్వహిస్తు న్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిపథంలో దూసుకుపోతుందని చెప్పారు. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిందన్నారు.

పూడికతీత పనులు పరిశీలన

ప్రజాశక్తి-కోడూరు : రైతులకు సమర్ధవంతంగా సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కోడూరు మండల మాజీ జడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు అన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ శాఖ వారు చేస్తున్న కోడూరు 13వ నెంబర్ పంట కాలువ పూడికతీత పనులను స్థానిక పార్టీ నేతలతో కలిపి శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముద్దినేని చంద్రరావు, పిల్లి మల్లికార్జున రావు ,ఉల్లి శేషగిరి రావు, బచ్చు వెంకటేష్, బొడ్డు వెంకన్న, బెల్లంకొండ కూర్మ కోటేశ్వరరావు, దావు చిన్నబాబు పాల్గొన్నారు.

పూడికతీత పనులు పరిశీలిస్తున్న దృశ్యం

ఎరువుల రిటైల్ అవుట్‌లెట్లు తనిఖీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులోని ఎరువుల రిటైల్ ఔట్‌లెట్‌లను మండల వ్యవసాయ అధికారి పి.పద్మ శుక్రవారం తనిఖీ చేశారు. మండలంలోని రిటైల్ డీలర్ల వద్ద, సొసైటీలలో యూరియా అందుబాటులో ఉందని, రైతులెవరూ ఆందోళన చెంది అధిక ధర్లకు ఎరువులు కొనవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. డీలర్లు అందరూ ప్రతిరోజు స్టాక్ బోర్డు పైన ఎరువుల నిల్వ, గరిష్ఠ చిల్లర ధర తప్పని సరిగా రాసి ఉంచా లని, యూరియా 45 కిలోల బ్యాగ్ గరిష్ఠ చిల్లర ధర 266.5 మాత్రమే అని, ఇంతకు మించి ఏ డీలర్ అయినా ఎక్కువ కు అమ్మితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చించారు. రైతులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. సాధారణ తనిఖీలో నాణ్యత పరీక్షల నిమిత్తం ఎరువులను శాంపిల్స్ తీసి ల్యాబ్‌కి పంపించినట్లు ఆమె తెలిపారు.

త్యాగశీలి సర్దార్ గౌతు లచ్చన్న

ప్రజాశక్తి - మైలవరం : స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా స్వతంత్ర భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన దీశాలి, త్యాగశీలి సర్దార్ గౌతు లచ్చన్న అని ఎంఎల్‌ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతిని శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో స్థానిక రభస కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహ సానికి కార్యదక్షతకు గౌతు లచ్చన్న నిదర్శనం అన్నారు. అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర పోరాటాల్లో పాల్గొన్న గొప్ప వ్యక్తి గౌతు లచ్చన్న అని కొనియాడారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** స్వతంత్ర సమరయోధులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా కొండపల్లి పురపాలక సంఘం కొండపల్లి టిడిపి కార్యాలయంలో గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళుల్పంచారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సాకిరి వెంకట నరసయ్య, మైలవరం నియోజకవర్గం బిసి సెల్ ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజు, బసవ ఉమా ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్ వెంకయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు ఎంఎ హైదర్, అజయ్, హరిబాబు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ళ వలలో పడొద్దు

ప్రజాశక్తి - తిరువూరు : స్మార్ట్ ఫోన్స్‌ను అతిగా వినియోగిస్తూ, తెలియని యాప్స్‌ను ఓపెన్ చేసి, సైబర్ నేరగాళ్ళ వలలో పడవద్దని ఆంగ్ల భాషా ఉపాధ్యాయ సంఘ కన్వీనర్ ఎం.రాం ప్రదీప్ సూచించారు. శుక్రవారం తిరువూరులోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు – తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ సోషల్ మీడియాలో నకిలీ ఖాతాలను నడిపే వారితో జాగ్రత్తగా ఉండాలని, ఆన్లైన్ గేమ్స్‌తో డబ్బు లు పోగొట్టుకునే అవకాశం ఉందని తెలిపారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యు.చక్రపాణి పాల్గొన్నారు.

దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : చేపల సొసైటీలో దళితులకు కూడా సమాన ప్రాతినిధ్యం కల్పించాలని అడిగిన దళిత యువకుడిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ మారబత్తుల గోపాల్ డిమాండ్ చేశారు. పళ్ళికంటి డేవిడ్ అలియాస్ యువరాజ్‌పై దాడిచేసిన అగ్రవర్ణాలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దవరంలో డేవిడ్‌ను పరామర్శించిన గోపాల్ మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న పలు విషయాల్లోని అవకతవకలను కొంతమంది దళిత యువకులు ప్రశ్నించడానికి జీర్ణించుకోలేని కొంతమంది అగ్రవర్ణాల వాళ్లు దళితులను చేపల సొసైటీలో సభ్యులుగా చేర్చుకునేది లేదంటూ డేవిడ్ ఇంటికి వెళ్లి అతనిపై దాడిచేసి, కులంపేరుతో దూషించి, బైక్‌ను ధ్వంసం చేసి 40 రోజులు గడుస్తున్నా పోలీసులు కేసు నమోదుచేయకుండా తాత్సారం చేయడం సరైంది కాదన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - తిరువూరు: వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తిరువూరు మండలం, రాజుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కె.శ్రావ్య పూర్ణిమ పేర్కొన్నారు. వర్షాకాలంలో వచ్చే కొత్త నీరు వల్ల ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో ఆరోగ్య, ఆశాకార్యకర్తల చేత ప్రజలకు అవగాహన కల్పించటమే కాకుండా జ్వర పీడితులు అధికంగా ఉన్న గ్రామాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నీరు నిలువ ఉన్న చోట అవసరమైన మందు పిచికారీ చేస్తున్నామన్నారు. దోమల ద్వారా వ్యాప్తిచెందే వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, బోదకాలు, మెదడువాపుతో పాటు ఇతర వ్యాధులను గుర్తించడంతో పాటు ఫీవర్ సర్వే చేయిస్తున్నామని ఆమె చెప్పారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులతో జ్వరం వస్తుందని, వెంటనే ఆసుపత్రికి చికిత్స చేయించుకుంటే త్వరగా కోలుకోవచ్చని అన్నారు. మెడికల్ షాపులో టాబ్లెట్లు వాడితే అది తాత్కాలిక ఉపశమనం అవుతుంది కానీ పూర్తిగా తగ్గదన్నారు. దీంతో జ్వరం ఎక్కువై తగ్గక ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్లేట్లెట్స్ 60 వేలు, 80 వేలు మధ్య ఉంటే ఆ రోగిని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నామని చెప్పారు. కాచి చల్లార్చిన నీళ్ళు తాగాలని, నిలవున ఆహార పదార్థాలకు దూరంగా ఉండి వేడివేడి పదార్థాలు తీసుకోవాలని, బయట ఆహార పదార్థాలను, ఫ్రిజ్‌లో ఉండే చల్లటి పదార్థాలను, పానీయాలను తీసుకోవద్దని చెప్పారు. దోమకాటుకు గురికాకుండా ఉండాలంటే దోమతెరలు ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు.

సకాలంలో రైతులకు సాగునీరివ్వాలి: తాతయ్య

జగ్గయ్యపేట : మండలంలోని బలుసుపాడులో రైతులు పంట పొలాలకు నీరు అందక వారి సమస్యలను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి గ్రామ రైతులు, నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి కాలువను పరిశీలించారు. రైతుల స్వచ్ఛందంగా చందాలు వేసుకొని కాలువ పూడిక తీయించారు. కానీ మెయిన్ కెనాల్ నుంచి నీరు రావడం లేదు. మెయిన్ కెనాల్‌లో తూటికాడ, రిబ్బన్ నాచు, జున్నుగడ్డి బాగా పెరిగి నీటి ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి. నీటి ప్రవాహం తగ్గడం వల్ల రైతుల పంటలకు సరిపడా నీరు అందకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా కాలువలో జంగిల్, తూటి కాడ, రెబ్బీన్ నాచు జున్నుగడ్డి తొలగించి సకాలంలో రైతులకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కానూరి కిషోర్, గ్రామ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

శ్రామిక నగర్ పాఠశాల ఆవరణలో మెరక పనులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి శ్రామిక నగర్ (కొత్త గేటు) మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రాంగణాన్ని జనసేన ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో – కన్వీనర్ బొళియశెట్టి శ్రీకాంత్ శుక్రవారం మెరక చేయించి తన మంచి మనసును చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవరణలో గోతులు ఉండి విద్యార్థులు కిందపడి గాయాల పాలవుతున్నట్లు హెచ్‌ఎం తెలుపగా మెరక చేయిస్తానని హామీ ఇచ్చారు. మరుసటి రోజే ఆయన ఆరు ట్రాక్టర్ల డస్ట్ తోలించి స్వయంగా ఆవరణలో పరిచి మెరక చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రామిక నగర్ పాఠశాలలో 170 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పారు. డస్ట్ తో మెరక చేసేందుకు స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువత సహకరించారని తెలిపారు. ఈ పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అడిగిన వెంటనే స్పందించి ఆవరణను మెరక చేయించిన శ్రీకాంత్ కు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

స్వయంగా పనులు చేస్తున్న శ్రీకాంత్

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రువారం ఎ.కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో గిరిజనులకు ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి నేరుగా ప్రజల నుండి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాదర్బార్ కార్యక్రమానికి గిరిజనుల నుండి అనూహ్య స్పందన లభించింది. గిరిజన సమస్యలపై 150 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఎ.కొండూరు మండలంలోని, అన్ని శాఖల అధికారులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మాజీ ఎంపిపి వాసం మునియ్య, గోపిరాజు, వనపర్ల డేవిడ్ రాజు, టిడిపి నాయకులు, ఎంపిడిఒ కె.ఎ.ఎస్.రవికాంత్, తహశీల్దార్ బి.ఆశయ్య, ఎంఇఒ ఎం.రాజశేఖర్, ఎంఇఒ 2 కేశవరావు, మండల వ్యవసాయాధికారి షేక్ టిప్పు సుల్తాన్, విద్యుత్ శాఖ ఏఈ నాగరాజు, ఏపీవో రామారావు, ఏపిఎం సత్యం, ఎస్ఐ చల్లా కృష్ణ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి - నందిగామ : అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు అని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు, అక్రమ రేషన్ తరలింపు పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు తెలిపారు. శుక్రవారం నందిగామ స్టేషను ఆవరణలో పాత్రికేయల సమావేశంలో సిఐ వైవిఎల్ నాయుడు మాట్లాడుతూ పట్టణంలో, రూరల్ గ్రామాలలో రౌడీయిజం చేసే రౌడీలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తనకు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో ఎస్ఐ–1 పండుదొర, ఎస్ఐ –2 దుర్గా మహేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ

కరెన్సీతో అంకమ్మ అలంకరణ

ప్రజాశక్తి - కంచికచర్ల : శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో అంకమ్మ తల్లి దేవాలయానికి రద్దీ పెరిగింది, దేవతా విగ్రహాన్ని కరెన్సీనోట్లతో అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. అలంకరణ కోసం 4,40,000 విలువైన కరెన్సీ నోట్లను వినియోగించారు. ఆలయ ముఖ మండపాన్ని కరెన్సీ నోట్ల తోరణాలతో శోభాయ మానంగా తీర్చిదిద్దారు.

అగ్నిమాపక కేంద్రంలో తనిఖీలు

జగ్గయ్యపేట: పట్టణంలోని అగ్నిమాపక కేంద్రాన్ని అగ్నిమాపక సేవలు అదనపు డైరెక్టర్ జి.శ్రీనివాసులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం పరిసరాలు, సిబ్బంది, వాటర్ టెండర్ పరికరాలు అన్నింటిని తనిఖీ చేశారు. కేంద్రపరిధిలో గల వరద ముంపు ప్రాంతాల గురించి ఆరా తీశారు. వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట అగ్నిమాపక కేంద్రం అధికారి కె.శ్రీనివాసరావు మరియు సిబందీ అదనపు డైరెక్టర్‌కి గౌరవ వందనం చేశారు.

మానసిక వికలాంగులతో ప్రేమగా మెలగాలి

ప్రజాశక్తి - తిరువూరు : మండల లీగల్ సర్వీస్ అథారిటీ అధ్వర్యంలో మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని అస్సిసి ఆశానికేతన్ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. లీగల్ సర్వీస్ అథా రిటీ చైర్మన్, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కె.మోతిలాల్ ప్రధాన వ్యక్తిగా పాల్గొని మాట్లాడుతూ మానసిక వికలాంగుల పట్ల ప్రేమతో మెలగాలని సూచించారు. వారిని కించ పరిచేలా మాట్లాడినా, అవమాన పరిచినా చట్టరీత్యా శిక్షకు గురవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకదా ని లక్ష్మీ నారాయణ అధ్యక్షులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మోతిలాల్

పోలీసులు శారీరక దృఢత్వం కలిగి ఉండాలి : ఎస్‌పి

వైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఎస్‌పి గంగాధరరావు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఇతర ఉద్యోగస్తులతో కంటే పోలీసులు మరింత శారీరక దఢత్వం కలిగి ఆరోగ్యంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కొరకు శుక్రవారం పోలీస్ కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపును జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది అందరూ ఆరోగ్యంగా ఉంటూ తమ విధులను నిర్వర్తించాలనే ఉద్దేశ్యంతో ఈ మెడికల్ హెల్త్ క్యాంప్ ముఖ్య ఉద్దేశం అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని సిబ్బంది అందరూ సద్వినిగం చేసుకోవాలని సూచించారు. 40 సంవత్సరాలకు పైబడిన వారు ఎక్కువగా కార్డియాక్ అరెస్ట్ కు గురి అవుతున్నారని, పోలీసు సిబ్బంది అందరూ ప్రతి రోజు కొంత సమయం వాకింగ్, జాగింగ్ లేదా రన్నింగ్ కు కేటాయించాలని, అంతేకాకుండా డ్యూటీ ముగించుకుని ఖాళీ సమయంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉన్న ఆధునిక జిమ్, షటిల్ కోర్టులు, టెన్నిస్ కోర్ట్ మరియు వాకింగ్ ట్రాక్ లను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్‌లో క్యాన్సర్, గుండె, కంటి, బిపి, షుగర్ వ్యాధుల పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 250 మంది పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పరీక్షలు చేయించుకున్నారు. ఈ మెడికల్ హెల్త్ క్యాంప్‌కు రమేష్ హాస్పటల్ నుండి డాక్టర్ సాయినాథ్, డాక్టర్ ఎన్ చేతన్ (కార్డియాలజీ), డాక్టర్ ఎన్ ప్రశాంత్ (న్యూరాలజీ), కరుణ(ఈ సి జి), సందీప్ అమరావతి ఐ హాస్పిటల్ నుండి బి. భువనేష్ (ఆప్టోమీటరిస్ట్) సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని ఘంటసాల, కొడాలి, శ్రీకాకుళం ఉప కేంద్రాల మరమ్మత్తుల కారణంగా ఆయా ఉప కేంద్రాల పరిధిలో గల గ్రామాలకు శనివారం ఉదయం 7.30 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏపీ సిపిడిసిఎల్ ఉయ్యూరు ఈఈ ఓ కష్ణానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఇంటి పరిసరాలు పరిశీలిస్తున్న అధికారులు

డెంగ్యూ జ్వరాలపై అవగాహన

ప్రజాశకి-తాడేపల్లి : తాడేపల్లి ప్రాధమిక ఆరోగ్య సిబ్బంది శుక్రవారం సీజనల్ వ్యాధులపై డెంగ్యూ జ్వరం, తదితరాలపై ఇళ్ల వెంబడి తిరిగి అవగాహన కల్పించారు. ఇంటి పెరట్లో డాబాలపై, రోళ్లు, కొబ్బరిచిప్పలు, వాడి పడేసిన ప్లాస్టిక్ వస్తువుల్లో నీరు నిల్వ నిలవ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జ్వరాలు ఎక్కువుగా ఉండడంతో తాడేపల్లితోపాటు ఉండవల్లి, పెనుమాక గ్రామంలో ప్రస్తుతం ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైద్య, ఆరోగ్య సిబ్బంది తెలిపారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు(వాసు) ఎఎన్ఎం అరుణకుమారి, ఆశ వర్కర్ విమల తదతరులు పాల్గొన్నారు.

కాల్వలో దూకి మహిళ గల్లంతు..?

ప్రజాశకి-తాడేపల్లి : బకింగ్ హామ్ కాలువలో దూకి మహిళ గల్లంతైన సంఘటన శుక్రవారం తాడేపల్లిలో చోటు చేసుకుంది. ఉండవల్లి సెంటర్ స్క్యూ బ్రిడ్జి సమీపంలో ఓ మహిళ కాలువలో దూకినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే దీనిని పోలీసులు ధృవీకరించడంలేదు. తాడేపల్లి ఎస్ఐ రమేష్ వివరణ కోరగా ఓ మహిళ దూకినట్లు తమకు సమాచారం అందిందని, కానీ నిర్ధిష్టంగా చెప్పలేమని తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్ల జక్కంపూడికి చెందిన రమాగా స్థానికులు పేర్కొన్నారు. ఆ మేరకు బందులువు కూడా తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

తాడేపల్లిలో అన్నక్యాంటీన్లు ప్రారంభం

ప్రజాశకి-తాడేపల్లి : తాడేపల్లి, ఉండవల్లిలో అన్నక్యాంటీన్లు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తాడేపల్లి నులకపేట వద్దగల అన్నక్యాంటీన్‌ను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసం వద్ద గల అన్నక్యాంటీన్‌ను కూటమి నేతలు అమరా సుబ్బారావు, ఎస్. నాగేశ్వరరావు, కొల్లి శేషు, డి. జోజివాసు, జి.వినయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్నక్యాంటీన్లు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యార్థులు

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - నందివాడ(గుడివాడ) : నందివాడ మండలంలోని రుద్రపాక పివిసిఎం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వేడుకలు నిర్వహించారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులయిన గుంజా శ్యామ్, పొట్ల కార్తీక్ లకు ఒక్కొక్కరికి రూ.4వేలు, మెరిట్ విద్యార్థులయిన కొరపాటి స్ఫూర్తి, సూర పల్లవిలకు ఒక్కొక్కరికి రూ.4వేలు చొప్పున నగదును స్ఫూర్తి ఫౌండేషన్ యాజమాన్యం సాయిబాబు అందజేశారు. అలాగే బొమ్మనబోయిన అంకమ్మ, సాంబశివరావుల జ్ఞాపకార్థం మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించిన అన్నెపు ఉషశ్రీ రూ.5వేలు, రెండవ బహుమతి సిల్వర్ మెడల్ సాధించిన కణితి వర్షితకు రూ.3వేలు, మూడవ బహుమతి బ్రాంజ్ మెడల్ సాధించిన తిరుక్కొవళ్ళూరు భువన చంద్ర వినయ్‌కు 2వేల రూపాయల మెమోరియల్ బహుమతులను డాక్టర్ బివి సుబ్బారావు అందజేశారు. హెడ్ మాస్టర్ సిహెచ్ సుబ్బారావు, ఆంగ్ల ఉపాధ్యాయులు రత్నప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్లవల్లి పారిశ్రామికవాడలో ఉపాధి అవకాశాలు

గన్నవరం ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు

కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామికవాడలో ఏర్పాటు చేయనున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన అశోక్ లేలాండ్ సంస్థ పునః ప్రారంభం కోసం గన్నవరం నియోజకవర్గవాసులతో పాటు కృష్ణా , ఎన్టీఆర్ జిల్లాల వసూలు కూడా ఎదురు చూస్తున్నారని గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో అశోక్ లేలాండ్ బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్ నిర్మాణం, పునః ప్రారంభంపై చెన్నై నుండి వచ్చిన సంస్థ ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు . సెప్టెంబర్ మాసం లో అశోక్ లేలాండ్ యూనిట్‌నీ పునః ప్రారంభించే ఉద్దేశం లో ఉన్నట్లు సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యేకు తెలిపారు. ప్రస్తుతం 75 ఎకరాల్లో రూ. 130 కోట్ల మేర పెట్టుబడి పెట్టినట్లు చెప్పారు. సంస్థ పునః ప్రారంభం కోసం మరో రూ.10 కోట్లతో శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా మల్లవల్లి లో పూర్తిస్థాయిలో బస్సు బాడీ బిల్డింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. మల్లవల్లి ప్లాంట్ లో మొదటగా బస్ బాడీ బిల్డింగ్ సెంటర్ ను ప్రారంభించి అనంతరం ట్రైనింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తామని ప్రతినిధులు పేర్కొన్నారు. భవిష్యత్తులో అసెంబుల్డ్ యూనిట్ ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ హొసూరు పారిశ్రామికవాడ ప్రారంభించిన సమయంలో అశోక్ లేలాండ్ , లక్ష్మి మిల్స్ , టీవీఎస్ మూడు కంపెనీలు మాత్రమే ప్రారంభించారని, తదనంతరం వీరి స్ఫూర్తితో 2000 కంపెనీలు ప్రారంభమయ్యాయని అన్నారు.ఈ పారిశ్రామికవాడలో నిరుద్యోగులకు త్వరలో ఉద్యోగావశకాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ లేలాండ్ హొసూరు ప్లాంట్ హెడ్ శ్రీధరన్ , కార్పొరేట్ ప్రాజెక్టు ప్లానింగ్ టీం హెడ్ కష్ణన్ ,అల్వార్ ప్రొడక్షన్ హెడ్ మహేంద్ర సింగ్ , హెచ్ ఆర్ సాంబశివరావు ఈ సమీక్షలో పాల్గొన్నారు .

పిఎఫ్ వివరాలు ఆన్‌లైన్లో చూపాలని యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : పిఎఫ్ స్లిప్స్ ఆన్లైన్‌లో చూపాలని, కృష్ణా జిల్లాలో చనిపోయిన ఉద్యోగులకు బూస్టర్ స్కీమ్ అమలు పరచాలని కోరుతూ యుటిఎఫ్, ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలోశుక్రవారం జడ్పీ ఇన్చార్జ్ సీఈవో ఆర్ సి ఆనంద కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ .సుందరయ్య మాట్లాడుతూ కృష్ణా జిల్లా పరిషత్‌లో పనిచేయుచున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు వారి జడ్పి పిఎఫ్ వివరాలు గత 3 సంవత్సరాలు నుండి ఆన్లైన్ పనిచేయకపోవడం వల్ల పిఎఫ్ స్లిప్పులు చూడడం, బ్యాలెన్స్ చూడటం, వ్యక్తిగత వివరాలు చూసు కోవడం వంటి వాటిలో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రతి పనికి జిల్లా పరిషత్ కార్యాలయం కి రావాల్సి వస్తుందని ఈ విషయం గురించి గతంలో అనేక పర్యాయాలు ప్రాతినిద్యాలు చేసిన గాని, ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు. కాబట్టి ఉద్యోగులు, ఉపాధ్యా యుల సమస్యలు వెంటనే పరిష్కారించాలని విజ్ఞప్తి చేశారు . అదే విధంగా చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల పిల్లలకు కారుణ్య నియామ కాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్, కష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి , జే.లెనిన్ బాబు, యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ఏ. ఉమా మహేశ్వర రావు, ఎన్టీఆర్ జిల్లా సహధ్య క్షులు ఎం.కష్ణయ్య, పూర్వ కోశాధికారి కే.సంజీవ రెడ్డి , ఆడిట్ కమిటి సభ్యులు ఎన్.ముత్తయ్య, జగ్గయ్య పేట నాయకులు అల్లిక నరసింహ రావు, ముక్తేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

జూనియర్ డాక్టర్‌ను హత్య చేసిన వారిని శిక్షించాలి : సిఐటియు

విజయవాడ : కలకత్తాలో వైద్య కళాశాలలో వైద్య విద్యార్థినీని అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. విజయవాడలోని ప్రభుత్వ కొత్త ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ల పోరాటానికి మద్దతు తెలిపారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ కలకత్తాలో అమానవీయ ఘటనకు మోడీ, మమతా బెనర్జీ ప్రభుత్వాలదే బాధ్యత అన్నారు. మహిళల మాన, ప్రాణాలకు రక్షణ లేదన్నారు. అసిఫా, హత్రాస్, ఘటనలు జరగడానికి కారణం ప్రభుత్వాల విధానాలే కారణమని తెలిపారు. బేటీ పడావో–భేటీ బచావో అని మోడీ ప్రచారాలు చేస్తుంటారని, మహిళలపై అత్యాచారాలు చేసిన వారికి బిజెపి అండగా నిలుస్తుందని అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు వై.సుబ్బారావు మద్దతు తెలిపారు.

విజయవాడలో మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్.శ్రీనివాస్

తిరువూరు : వెస్ట్ బెంగాల్‌లో ట్రైనీ డాక్టర్ పై హత్యాచారం చేసిన హత్య చేసిన ఘటనపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరువూరులో ప్రయివేట్ ఆసుపత్రుల డాక్టర్లు, సిబ్బంది శుక్రవారం ఆందోళన చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వైద్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో కె.మాధవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి.రామకోటేశ్వ రావు, వి.రవీంద్ర, ఎస్.చంద్ర శేఖర్రెడ్డి, శ్రీనివాస్ బహదూర్, మధు కీర్తి, బి.రమేష్, పాల్గొన్నారు.

తిరువూరు ఆర్‌డిఒకు వినతిపత్రం ఇస్తున్న వైద్యులు

క్రీడలకు పూర్తి సహకారమే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ ర్యాంకింగ్ టిటి టోర్నీ ప్రారంభోత్సవంలో కెఎల్‌యు స్టూడెంట్ డీన్ ప్రసాద్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : క్రీడలకు, క్రీడాకారులకు పూర్తి సహకారం అందించడమే కె.ఎల్.డీమ్డ్ యూనివర్సిటీ లక్ష్యమని స్టూడెంట్ అఫైర్స్ డీన్ కె.ఆర్.ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్, దాముస్ టేబుల్ టెన్నిస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ పర్యవేక్షణలో వడ్డేశ్వరంలోని కె.ఎల్.డీమ్డ్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ క్రీడలకు పెద్ద వేస్తుందని, టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి టోర్నీ యూనివర్సిటీలో నిర్వహించడం ఆనందదాయకమన్నారు. తమ యూనివర్సిటీలో క్రీడాకారులకు స్కాలర్ షిప్ తో పాటు ఫీజు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. యూనివర్సిటీలో వచ్చే ఏడాది నేషనల్ టోర్నమెంట్ నిర్వహణకు పూర్తి సహకారం అందించనున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు టేబుల్ టెన్నిస్ ఆడి టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ స్పోర్ట్స్ డీన్ డా.కె.హరి కిషోర్, ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి పి.విశ్వనాథరావు, టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి వై.దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తనకు అవార్డు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విజయవాడ మున్సి పల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్, కొండపల్లి పురపాలక అదనపు కమిషనర్ బి.రమ్య కీర్తనకు అవార్డు లభించింది. నగ రంలో గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన ప్రతిభా అవార్డును అందజే శారు. కమిషనర్‌కు అవార్డు లభించడం పట్ల కొండపల్లి మున్సిపల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలిపారు.

వ్యవసాయ శాఖలో విజయబాబుకు గుర్తింపు

ప్రజాశక్తి - గంపలగూడెం : నాలుగేళ్లుగా రైతులకు అందు బాటులో ఉండి, తగిన సలహాలు, సూచనలు చేసిన పి.విజయ్ బాబుకు ప్రభుత్వం నుండి గుర్తింపు లభిం చింది. పెనుగొలను గ్రామ వ్యవసాయ శాఖ సహాయ కులుగా, కొనసా గుతూ, ప్రభుత్వంచే గుర్తింపు పొందారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విజయవాడలో ప్రభుత్వం ప్రతిభా పురస్కార సంబరాలు నిర్వహించింది. అందులో భాగంగా, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ సృజన చేతుల మీదగా విజయబాబు ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ (డిఎఒ)నాగమణిమ్మ సమక్షంలో అందుకున్నారు.

నేడు ఓక్స్ ఓవర్సీస్ గ్లోబల్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్

విదేశాల నుండి 40 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు రాక

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఓక్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ఆధ్వర్యంలో ఈనెల 17న నగరంలోని హోటల్ డివి మానర్‌లో 'గ్లోబల్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ – 2024' నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ మల్లిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. టిక్కిల్ రోడ్డులోని సంస్థ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శు క్రవారం ఉదయం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విదేశాలలో విద్యను అభ్యసించే వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుందని, అయితే వారికి కోర్సులు, స్కాలర్‌షిప్‌లతో పాటు ఏయే దేశాలలో ఎటువంటి విద్యా కోర్సులు ఉన్నాయో తెలియచేయడంతో పాటు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించేందుకు ఈ గ్లోబల్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ ఉపయోగపడుతుందన్నారు. శనివారం ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో సుమారు 40 విశ్వవిద్యాలయాల నుండి ప్రతినిధులు పాల్గొని కోర్సులు వివరించడంతో పాటు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తారన్నారు. యుఎస్ఎ, యుకె. కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఈరోపియన్ దేశాల నుండి విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ముఖ్యంగా డిగ్రీ పూర్తయిన తరువాత అక్కడ విశ్వవిద్యాలయాలు అనుసరిస్తున్న కోర్సులు, కోర్సు తరువాత ఉద్యోగ అవకాశాల గురించి తెలియచేస్తారన్నారు. ఓక్స్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ ఆంధ్ర, తెలంగాణ క్లయింట్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ ఎస్.ఎం.షరీఫ్

మాట్లాడుతూ అబ్రాడ్ ఎడ్యుకేషన్‌లో 16 సంవత్సరాల అనుభవం ఉన్న ఓక్స్ ఓవర్సీస్ వారు తొలిసారిగా పెద్ద స్థాయిలో ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా అర్హులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విదేశీ విశ్వవిద్యాలయాల్లోని కోర్సులు తెలుసుకుని, స్పాట్ అడ్మిషన్స్ ఆయా కోర్సులలో పొందోచ్చని తెలిపారు. అవసరమైన వారికి ఎడ్యుకేషన్ లోన్ సదుపాయం కూడా వివిధ బ్యాంకుల నుండి అందించనున్నట్లు తెలిపారు. వీటితో పాటు వీసా ప్రాసెస్, కెనడా ఇమ్మిగ్రేషన్, జాబ్ సెర్చ్, విసా డిపెండెంట్ వీసా గురించి అవగాహణ కల్పించనున్నట్లు తెలిపారు. ఎటువంటి ప్రవేశ రుసుము లేదని, ఎవరైనా పాల్గొని వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 9966 166 659 నందు పంప్రదించవచ్చని తెలిపారు.

ఉత్సాహంగా శామ్‌సంగ్ సాల్వ్ టు మారో కార్యక్రమం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులకు చక్కటి ఆలోచన పెంపొందించే విధంగా శాంసంగ్ ఆధ్వర్యంలో సాల్వ్ ఫర్ టు మారో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని దీనికి విద్యార్థుల వద్ద నుండి మంచి స్పందన లభిస్తుందని శాంసంగ్ రీజనల్ ఇన్‌ఛార్జి కె. ప్రతాప్‌కుమార్ అన్నారు. ఎం.జి. రోడ్డులోని శామ్‌సంగ్‌స్టోర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలను తెలిపారు. శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో కార్యక్రమాన్ని విద్యార్థులలో ప్రతిభా పాటవా లను అందించేందుకుగానూ దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాలలో నిర్వహించినట్లు తెలిపారు. ఫైనలిస్టులో మన రాష్ట్రంలోని విశాఖపట్నంకు చెందిన హమారా ల్యాబ్స్ బృందం అర్హత సాధించిందని తెలిపారు. శామ్‌సంగ్ సిఎస్ఆర్ యాక్టివిటీ క్రింద ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

బాదంతో చక్కటి ఆరోగ్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రోజువారీ ఆహారంలో బాదం వంటి పోషకమైన ఆహారాలను తీసుకోవడం వలన మంచి శక్తిని, చక్కటి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని ప్రముఖ పోషకాహార నిపుణులు డాక్టర్ కుమార్ అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో పోషకాహారంపై అవగాహనా సదస్సు శు క్రవారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాదం తీసుకోవడం వలన మనకు చక్కటి ఆరోగ్యంతో పాటు ఎటువంటి దుష్ఫలితాలు ఉండవన్నారు. రోజులో ఒకసారి బాదం తీసుకోవాలన్నారు. అలాగే పండుగలు, శుభ కార్యాలు వంటి వాటిల్లో బాదం ఆహార పదార్థాలు స్వీట్లు, బాదంను ఇవ్వడం ద్వారా చక్కటి ఆరోగ్యం గురించి తెలియచేసినట్లు అవుతుందన్నారు. రానున్న రక్షాబంధనం, పండుగల సందర్భంగా బాదంతో చేసిన ఉత్పత్తులను కూడా మార్కెట్లోకి తీసుకువచ్చారని తెలిపారు. బాదంపప్పులో విటమిన్ –ఇ, ఉందని అన్నారు.

అమెజాన్‌తో ఆప్కో కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెజాన్ సంస్థ, ఆప్కో హ్యాండ్లూమ్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అమెజాన్ ప్రతినిధి కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత, హస్త కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేతనే వస్త్రాలను వినియోగించాలని వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆప్కో వస్త్రాలపై ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని అయితే విస్తృత స్థాయిలో చేనేత ప్రోత్సాహమే లక్ష్యంగా తాము అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

శ్రీనివాసరావుకు ఉత్తమ కండక్టర్ అవార్డు

జగ్గయ్యపేట : ఎపిఎస్ఆర్‌టిసి జగ్గయ్యపేట డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న పసుపులేటి శ్రీనివాసరావు అత్యధిక ప్రతిభ కనపరిచినందుకు జిల్లా స్థాయిలో బెస్ట్ కండక్టర్‌గా ఎన్నికై ఆగస్టు 15న విజయవాడ పోలీస్ పేరెడ్ గ్రౌండ్స్‌లో కలెక్టర్ సృజన చేతుల మీదుగా అవార్డు అందుకు న్నారు. శ్రీనివాసరావు బెస్ట్ కండక్టర్‌గానే కాదు కార్మిక సంఘ నాయకు డుగా, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా కూడా పనిచేస్తూ ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం స్పందిస్తూ ఉద్యోగులకు అందుబాటులో ఉండేవారు. ఆయనను జగ్గయ్యపేట డిపో యూనియన్ నాయకులు, సభ్యులు డిపోలోని ఉద్యోగులు, అధికారులు అభినందించారు.

దుర్గమ్మకు బంగారు సూత్రాలు విరాళం

ప్రజాశక్తి, వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి పటమట, విజయవాడకు చెందిన తోట లక్ష్మీ భర్త తోట నాగ భూషణ్‌రావు మరియు వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి అలంకరణ నిమిత్తం కానుకగా 43.5 గ్రాముల బరువు గల బంగారు రెండు సూత్రాలను ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవిని శుక్రవారం కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి శ్రీ అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వ చనం చేయగా ఆలయ ఈఈ శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

దుర్గమ్మ దర్శనానికి యాత్రికులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రావణ (రెండో) శుక్రవారం, 'శ్రీ వరలక్ష్మి దేవి' అలంకారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమి చ్చారు. శ్రావణ శు క్రవారం సందర్భంగా యాత్రి కులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్నీ ఏర్పాట్లును పర్యవేక్షించారు.